విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

గురువారం 06 మార్చి 2025 | 8 పేజీలు

'అగ్రిగోల్డ్' ఆస్తులు పరిరక్షించాలి

ముప్పాళ్ల నాగేశ్వరరావు డిమాండ్

విశాలాంధ్ర-పామూరు రూరల్ : అగ్రిగోల్డ్ తోటలను నరికి తమ సొంత ఆస్తులు లాగా అక్రమ రవాణాకు పాల్పడుతున్న దొంగలను శిక్షించి, వారి నుండి సొమ్మును రికవరీ చేయాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు ముప్పాళ్ల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. బుధవారం మండలంలో అగ్రిగోల్డ్ సంస్థల జామాయిల్ తోటలను అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సీపీఐ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జామాయిల్ అక్రమ రవాణా జరుగుతున్నప్పటికీ అధికారులు గుడ్లు అప్పగించి చూస్తున్నారని విమర్శించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి తొమ్మిది నెలలు అయినప్పటికీ అగ్రిగోల్డ్ సమస్యను పరిష్కరించుటకు ముఖ్యమంత్రికి సమయం దొరకలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ 2015 నుండి అగ్రిగోల్డ్ ఆస్తుల పరిరక్షణ కోసం, నిరవధిక ఉద్యమాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు మిగతా 2 లో ...

ఆధిపత్య పోరు

దామచర్ల సోదరుల మధ్య విభేదాలు

- ఒంగోలులో సత్య ఫ్లెక్సీల తొలగింపు
- ఆగ్రహం వ్యక్తం చేసిన సత్య అభిమానులు
- ఎమ్మెల్యే జనార్ధన్ కావాలనే ఫ్లెక్సీలు తొలగింపచేశారని విమర్శలు
- సత్య పుట్టినరోజుతో బహిర్గతమైన అసంతృప్తి జ్వాలలు
- ఒంగోలు, కొండేపి నియోజకవర్గాల్లో రెండుగా చీలిన టీడీపీ కేడర్

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : జిల్లా రాజకీయాల్లో దామచర్ల కుటుంబానికి ప్రత్యేక గుర్తింపు ఉంది. మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఆ పార్టీలో ఉన్నారు. కొండేపి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా పనిచేశారు. ఆయన మరణానంతరం దామచర్ల ఆంజనేయులు రాజకీయ వారుసుడుగా ఒంగోలు ప్రస్తుత ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రాజకీయాల్లోకి ప్రవేశించారు. అనంతరం 2004లో జనరల్‌గా ఉన్న కొండేపి నియోజకవర్గం ఎస్సీ రిజర్వ్‌డ్‌గా మారింది. దీంతో దామచర్ల జనార్ధన్ ఒంగోలు నియోజకవర్గాన్ని నమ్ముకొని రాజకీయాన్ని ప్రారంభించారు. ఒంగోలులో నాలుగు సార్లు పోటీ చేసి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. కొండేపి నియోజకవర్గం ఎస్సీ నియోజకవర్గంగా మారడంతో కొండేపి నియోజకవర్గంలో దామచర్ల ఆంజనేయులు మరో మనుమడు దామచర్ల సత్య రాజకీయ అరంగ్రేటం చేసి కొండేపి నియోజకవర్గ బాధ్యతలను చూస్తున్నారు. కొండేపి నియోజకవర్గం ఎస్సీ కావడంతో అక్కడ నుండి డోలా బాలవీరాంజనేయస్వామికి తెలుగుదేశం పార్టీ టిక్కెట్టు ఇప్పించి ఆయనను మూడు సార్లు హ్యాట్రిక్‌గా ఎమ్మెల్యేగా గెలిపించుకోవడంలో దామచర్ల సత్య ఆయన తండ్రి పూర్ణచంద్రరావు పాత్ర కీలకం. తద్వారా తక్కువ సమయంలోనే దామచర్ల సత్య రాజకీయంగా అంచలంచెలుగా ఎదిగారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుకు టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు సత్య అత్యంత మిగతా 2 లో ...

పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేద్దాం

- జిల్లా అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి
- పర్యాటక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్‌జైన్

విశాలాంధ్ర - బాపట్ల : పర్యాటక ప్రాంతంగా బాపట్ల జిల్లాను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆ దిశగా కృషి చేయాలని పర్యాటక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ జిల్లా కలెక్టర్‌కు సూచించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో పర్యాటకశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని తక్కువ సమయంలో మెరుగుపరుచుటకు, జిడిపి రేటును పెంచడానికి సులువైన మార్గంగా పర్యాటకరంగాన్ని అభివృద్ధి చేయడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రాష్ట్రంలో మొత్తం 710 బీచ్‌లు ఉన్నాయని తెలిపారు. పర్యాటక రంగంలో ప్రైవేటు వ్యక్తులు నుండి పెట్టుబడులు వస్తాయన్నారు. పర్యాటక రంగంలో ఇతర రాష్ట్రాల నుండి దేశాల నుండి ప్రజలను ఆకట్టుకోవచ్చని దిశగా రాష్ట్ర ఆదాయం పెరుగుతుందన్నారు. దానికి సంబంధించి మిగతా 2 లో ...

రైతులను వంచించేలా కేంద్ర ప్రభుత్వ పాలన

4 లో..

సీఎం సభ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలన

2 లో

అప్కాస్ విధానం కొనసాగించాలి

2 లో

ఆధిపత్య పోరు

(మొదటిపేజీ తరువాయి)

సన్నిహితమయ్యాడు. దీంతో ఇటు ఒంగోలులో దామచర్ల జనార్దన్ అటు కొండెపి నియోజకవర్గంలో దామచర్ల సత్య పార్టీలో పాతుకుపోయారు. దామచర్ల సత్య పార్టీలో చేస్తున్న పని విధానాన్ని గుర్తించిన తెలుగుదేశం పార్టీ అధిష్టానం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత సత్యకు మారిటైం బోర్డు కార్పొరేషన్ చైర్మన్ పదవిని కట్టబెట్టింది. రాజకీయంగా జిల్లాలో దామచర్ల ఆంజనేయులు వారసులుగా జిల్లాలో అటు జనార్దన్, ఇటు సత్య ఇరువురు టీడీపీలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే ఇటీవల కాలంలో దామచర్ల కుటుంబంలో రాజకీయ ఆధిపత్య పోరు ఉందని పలువురు అక్కడక్కడ చెప్పుకుంటున్నా పెద్దగా పట్టించుకోలేదు. వాస్తవానికి గత కొంతకాలంగా ఎమ్మెల్యే జనార్దన్‌కు సత్యకు మధ్య రాజకీయ ఆధిపత్య పోరా లేకుంటే కుటుంబంలో ఆస్తుల దగ్గర వివాదమా ఏదేమైనప్పటికీ వారిద్దరి మధ్య సత్సంబంధాలు బాగా తగ్గాయి. ఒకరికొకరు ఎదురు పడినప్పుడు పలకరించుకోవడం తప్ప ప్రేమ ఆప్యాయంగా మాట్లాడుకున్న సందర్భాలు తక్కువే. గత కొంతకాలంగా కుటుంబంలో వాస్తవాలు బయటకు రాకపోయిన ప్పటికీ రాజకీయంగా ఇద్దరు ప్రజలతో మమేకమై ఉన్న నేపథ్యంలో వారిద్దరి వ్యవహార శైలి జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. వారిద్దరి మధ్య వివాదాలు ఉన్నాయని, రాజకీయ ఆధిపత్య పోరు నడుస్తుందని, ఒకే కుటుంబంలో ఇద్దరు కలిసుండి జిల్లాలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన ఇరువురు ఒకరిపై ఒకరు విమర్శించుకోవడం పార్టీలో కొంతమందికి తలనొప్పిగా మారింది. వారిద్దరి మధ్య రోజురోజుకు అఘాధం పెరుగుతున్న విషయం అందరూ గమనిస్తూనే ఉన్నారు. అయితే అది నాలుగు గోడల మధ్య ఒక స్థాయి వరకే పరిమితమై ఉంది. అందుకే ప్రజలు ద్వితీయ, తృతీయ శ్రేణి టీడీపీ కేడర్ పెద్దగా పట్టించుకోలేదు. అంతవరకు ఓకే. కాకపోతే దామచర్ల సత్య మారిటైంబోర్డు చైర్మన్‌గా ఎంపికైన తరువాత జరుపుకునే పుట్టినరోజును సత్య అభిమానులు ఘనంగా నిర్వహించాలని భావించారు. ఈ క్రమంలో కొండెపి నియోజకవర్గంతో పాటు ఒంగోలులో కూడా సత్య అభిమానులు కొన్ని ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. దీంతో మునిసిపాలిటీ అధికారులు దామచర్ల సత్య పేరుతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించారు. అంతే కాకుండా ఒంగోలు కార్పొరేషన్ పరిధిలో డివైడర్లు మరమ్మతులు జరుగుతున్నాయని, ఎవరు ఫ్లెక్సీలు కట్టినా శిక్షార్హులని నోటీసులు జారీ చేశారు. దీని వెనుక సత్య సోదరుడు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ఉన్నారని, ఆయనే ఫ్లెక్సీలను తొలగించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారని సత్య అభిమానులు బహిరంగంగా విమర్శలు చేస్తున్నారు. ఫ్లెక్సీలు తొలగిస్తున్న దృశ్యాలను కొంతమంది చిత్రీకరించి సోషల్ మీడియాలో పోస్టులు చేశారు. మొత్తం మీద పరిశీలిస్తే గత కొంతకాలంగా దామచర్ల కుటుంబంలో ఉన్న రాజకీయ ఆధిపత్య పోరు లేదా ఇతర వివాదాలు ఒక్కసారిగా బహిర్గతం కావడంతో జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. వీరిద్దరి మధ్య పోరు తప్పకుండా తెలుగుదేశం పార్టీకి నష్టం జరుగుతుందనేది ఆ పార్టీలో సీనియర్ నాయకులు అభిప్రాయం. ప్రస్తుతం ఫ్లెక్సీలతో మొదలైన ఈ వివాదం ఎటువైపు దారితీస్తుందనేది వేచి చూడాలి..

అగ్రిగోల్డ్ ఆస్తులు పరిరక్షించాలి

(మొదటిపేజీ తరువాయి)

పట్టించుకోవడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. అగ్రిగోల్డ్ ఆస్తులు సిఐడి స్వాధీనం చేసుకున్నప్పటికీ అక్రమార్కులు జామాయిల్ నరికి సొమ్ము చేసుకుంటున్నారని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అగ్రిగోల్డ్ సమస్యను పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. అనంతరం డిమాండ్స్‌తో కూడిన వినతిపత్రాన్ని స్థానిక తహసిల్దార్ రమణారావుకు అందజేసి సమస్యను వివరించారు. ఈ కార్యక్రమంల అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.తిరుమలరావు, అప్పటి కొండారెడ్డి, లక్ష్మణ, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాతుల ప్రభాకర్, సిపి జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి, జిపి రామారావు, వజ్రాలు సుబ్బారావు పేరం రఘునాథరెడ్డి, ఆర్ సూరిబాబు, ఇర్రి వెంకట్ రెడ్డి, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలన

విశాలాంధ్ర-మార్కాపురం : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 8వ తేదీన మార్కాపురంకు విచ్చేయుచున్న నేపథ్యంలో, అన్నీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా, స్థానిక శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తో కలిసి పట్టణంలోని ఎస్వికెపి కళాశాలలో జిల్లా అధికారులతో సమావేశమై ముఖ్యమంత్రి పర్యటన ముందస్తు ఏర్పాట్లు పై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళా దినోత్సవ రాష్ట్ర స్థాయి కార్యక్రమం మార్కాపురంలో జరుగుతున్నందున, సదరు కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి విచ్చేయుచున్న నేపథ్యంలో పర్యటనకు సంబంధించి కేటాయించిన విధులను తూచాతప్పకుండా పాటిస్తూ అన్నీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర స్థాయి కార్యక్రమం జరుగుచున్నందున ఇతర జిల్లాల నుండి మహిళా అచీవర్స్, వివిధ శాఖల హెచ్ఓడి ముఖ్యమంత్రి సందర్శించు స్టాల్స్ పై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. తొలుత జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, స్థానిక శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తో కలసి రాయవరం వద్ద, ఎస్వికెపి కళాశాల, మార్కెట్ యార్డు, సౌజన్య కన్వెన్షన్ హాల్, తర్లుపాడు రోడ్డు సాయి బాలాజీ స్కూల్ వద్ద, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, బోడ పాడు వద్ద తదితర ప్రదేశాల్లో పర్యటించి బహిరంగ సభ, హెలిప్యాడ్ కోసం అనువైన స్థలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, సబ్ కలెక్టర్, బి. వెంకట్ త్రివినాగ్ పాల్గొన్నారు.

అప్కాస్ విధానం కొనసాగించాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : అప్కాస్ విధానం కొనసాగించాలంటూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ రాష్ట్ర నాయకుల పిలుపుమేరకు బాపట్ల జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ సంయుక్తంగా కలెక్టరేట్ వద్ద కలెక్టర్‌ను కలిసి అర్జీ ఇచ్చేందుకు వెళుతుండగా పోలీసులు అడ్డుకొని అనుమతించక పోవడంతో కలక్టరేట్ వెళ్ళు దారిలో బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్ మాట్లాడుతూ అప్కాస్ రద్దు నిర్ణయం వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంలో పారిశుద్ధ కార్మికులకు మేలు జరుగు అంశాలను అమలు చేశారని వాటినే కొనసాగించాలన్నారు. జగన్‌పై కోపం జగన్ మీద చూపించాలని కానీ వెట్టిచాకిరి చేసే మా మీద ఎందుకు అంటూ ప్రశ్నించారు. పేర్లు మార్చి మా ప్రయోజనాలు ఇవ్వాలని కార్మికులు కోరుతున్నారన్నారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోటి దాసు మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 40 వేలమంది అప్కాస్ కార్మికులుగా పనిచేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అప్కాస్ ను తొలగించాలని ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. 2014 సంవత్సరంలో టీడీపి ప్రభుత్వమే 279 అనే జీవోని పెట్టి జీతాలు సక్రమంగా ఇవ్వకపోగా అనేక వేల రూపాయల పిఎఫ్‌ను చెల్లించకపోవడం వలన రాష్ట్రంలో కార్మికులు చాలా ఇబ్బందులు గురయ్యారన్నారు. నేటి వరకు కూడా 279 జీవో తాలూకా బకాయిలు చెల్లించలేదన్నారు. అప్కాస్ ఉండుటవలన కార్మికులకు సక్రమంగా జీతాలు చెల్లించడం జరుగుతున్నదన్నారు. ప్రభుత్వంపై విషయంలోను పరిశీలన చేసి పేద ప్రజల ఉద్యోగ రక్షణను దృష్టిలో పెట్టుకుని అప్కాస్ పేరు మార్చి ఇంకొక పేరుతోనైనా ఇదే విధానం కొనసాగించవలసిందిగా కోరారు. సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ మాట్లాడుతూ నిత్యం పనిచేసే కార్మికులపై ప్రభుత్వం కక్ష సాధించటం సరైన విధానం కాదన్నారు. అప్కాస్ విధానం రద్దు చేసే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా రెవిన్యూ అధికారి గంగాధర్‌గౌడ్ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డి. సుబ్బారావు, కార్యదర్శి దొక్కా మాల్యాద్రి, చీరాల అధ్యక్షులు డి. నాగేశ్వరావు, సెక్రటరీ పి. కామాక్షి, సత్యవతి, వెంకటలక్ష్మి, ఈశ్వరమ్మ, కుమారి, దుర్గ, విజయలక్ష్మి, బాబురావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దామచర్ల సత్య పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర - సింగరాయకొండ : రాష్ట్ర మార్టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పుట్టినరోజు సందర్భంగా సింగరాయకొండ మండల పరిధిలోని బింగినపల్లి గ్రామ పంచాయతీలో బుధవారం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ నేపథ్యంలో ఎస్టీ కాలనీ శ్రీరాములు వారి దేవాలయంలో పూజలు నిర్వహించి అక్కడే ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎస్టి కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని దామచర్ల సత్య జన్మదిన కేకు ను కట్ చేసిన అనంతరం ఎస్టీ మహిళ ఆడపడుచులకు బింగినపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేశారు. నాయకులు మాట్లాడుతూ గతంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి దోల బాల వీరాంజనేయ స్వామి జన్మదిన వేడుకలను ఇక్కడే నిర్వహించామని మరల ఈరోజు దామచర్ల సత్య పుట్టినరోజు వేడుకలు ఇక్కడ నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు సన్నిబోయిన మాలకొండయ్య, కూడి రోసిరెడ్డి,నూకసాని శ్రీనివాసులు, నూకసాని శివ కోటయ్య,నూకసాని రాకేష్, మాదాల రాంబాబు, నూకసారి నాగభూషణం, నొకసాని సింగయ్య, ఏలూరు సుబ్బారావు, నొకసాని వెంకటేశ్వర్లు, అల్లడి ఏడుకొండలు, మంచు మాలకొండయ్య, మద్దెల వెంకటేష్,సప్పిడి శేఖర్, బక్క రమణారెడ్డి, ఎస్టి నాయకులు రమణయ్య,శ్రీను రాములు, రాములమ్మ, అంజయ్య, ఆదిలక్ష్మి,సుధీష్ణమ్మ,రేణు, వాళ్ళ బ్రహ్మయ్య పాల్గొన్నారు.

అభివృద్ధి చేద్దాం

(మొదటిపేజీ తరువాయి)

బీచ్‌ల వద్ద మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. బీచ్‌ల వద్ద రిసార్టు ఏర్పాటు చేయాలన్నారు. పర్యాటకులు జిల్లా యొక్క ప్రాముఖ్యతను తెలుసుకునే విధంగా వారిని ఆకట్టుకోవడానికి హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలన్నారు. చీరాలలో చేనేత చీరల తయారీ విధానం గురించి, జీడిపప్పు ప్రాసెసింగ్ గురించి, రొయ్యల ప్రాసెసింగ్ గురించి కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. వాటి గురించి వివరించడానికి శిక్షణ పొందిన వారిని నియమించాలన్నారు. పర్యాటకులు, యువకులు బీచ్‌లో ఫోటోషూట్లు,రీల్స్ తయారు చేయడానికి ఎక్కువగా వస్తుంటారన్నారు. వారి కొరకు బీచ్లలో బీచ్ స్పోర్ట్స్, హౌస్ బోటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. చీరాల చీరల గురించి ఒక కథనాన్ని తయారు చేయాలని తెలిపారు. పర్యాటకులను ఆకట్టుకునే విధంగా బీచ్ దగ్గర వివిధ రకాలైన భోజన స్టాల్స్‌ను ఏర్పాటు చేయాలన్నారు. భోజనం చాలా రుచికరంగా ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రిసార్ట్ ల యొక్క నిర్వహణ బాగుండాలన్నారు. బీచ్ దగ్గర రోడ్లు,విద్యుత్ సౌకర్యం, మంచినీళ్లు, కాలువలు, మరుగుదొడ్లు, పరిసరాలు పరిశుభ్రంగా ఉండా లన్నారు. పర్యాటకులు బీచ్లకు వచ్చి ఆహ్లాదకర వాతావరణంలో సంతోష దాయకంగా ఉండాలే తప్ప నిరాశకు గురి కాకూడదని ఆయన అన్నారు.

ఆదిశగా బీచ్‌ల అభివృద్ధికి తోడ్పడాలని ఆయన అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో మొత్తం 6 బీచ్‌లు ఉన్నాయని తెలిపారు. చీరాల ఓడరేవు, పాడు రంగాపురం, సూర్యలంక, విజయలక్ష్మి పురం, రామాపురం, పొట్టి సుబ్బయ్య పాలెం బీచ్‌లు ఉన్నాయని ఆయన ముఖ్య కార్యదర్శికి వివరించారు. జిల్లాలో ఉన్నటువంటి ప్రముఖ దేవాలయాలు, బీచ్ దగ్గర చేపట్టే పనులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రత్యేక ముఖ్య కార్యదర్శికి వివరించారు. వాటితో పాటు బాపట్ల లో 50 హెక్టార్లు, చీరాలలో 50 హెక్టార్ల లో ఏర్పాటు చేసిన నగరవరం గురించి వివరించారు.అనంతరం జిల్లాలో బీచ్ దగ్గర రిసార్టుల యజమానుల సమస్యల గురించి, చేపట్టవలసిన పనుల గురించి పర్యాటకశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ సుదీర్ఘంగా చర్చించారు. వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి, బీచ్ ల అభివృద్ధికి గురించి మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కు సూచించారు. రిసార్టు యజమానులు వారి సమస్యల గురించి ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి వాటిని సాధించుటకు ఒక నోడల్ అధికారిని ఏర్పాటు చేసుకోవాలని, పర్యవేక్షించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ విఠలేశ్వర్ పాల్గొన్నారు.

ఉత్తమ అవార్డు గ్రహీతలకు అభినందనలు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : కొనకనమిట్ల మండలంలోని చిన్నారికట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు పండిట్‌గా పనిచేస్తున్న, పొదిలి మండల బాప్టిస్ట్ పాలానికి చెందిన తాళ్లూరి రామారావుకు 2024 సంవత్సరంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు 2025 లో రాష్ట్ర విద్యా భూషణ్ అవార్డులను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు .కార్డు స్వచ్ఛంద సేవా సంస్థలో సామాజిక కార్యకర్తగా పనిచేస్తున్న పొదిలి పుల్లర్ పేట కు చెందిన గురిజాల రాజేశ్వరరావు జిల్లా ఉత్తమ సామాజిక కార్యకర్త అవార్డు అందుకున్నారు. ఉత్తమ అవార్డులు అందుకున్న రామారావు రాజేశ్వరరావు లను పొదిలి పట్టణంలోని బ్రహ్మయ్య తోట కాలనీలో మంగళవారం రాత్రి ఎం ఈ ఎఫ్ ,ఎం ఆర్ పి ఎఫ్ సభ్యులు నాయకులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సభకు పొదిలి మండల మాదిగ ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షులు గాలి ముట్టి రమేష్ అధ్యక్షత వహించి మాట్లాడగా గౌరవ అధ్యక్షులు గుర్రం మల్లికార్జునరావు, ఎం ఈ.ఎఫ్ మార్కాపురం నియోజకవర్గం ఇన్చార్జిలు గుంటూరు ఐజాక్ బాబు, కిరణ్ కుమార్, ఏబి ఎం చర్చి పెద్దలు గాలిమిట్టె జోసెఫ్ గొల్లపూడి మృత్యుంజయరావులువారి సేవలను గురించి కొనియాడారు వారికి ఆత్మీయ అభినందనలు తెలిపారు. అనంతరం అవార్డు గ్రహీతలు రామారావు రాజేశ్వరరావు లను శాలువాలు కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ సభ్యులు మహిళా ప్రతినిధులు కిరణ్ మై ,షకీలా మండల ఎంఈఎఫ్ ఎంఆర్పి ఎస్ నాయకులు సభ్యులు బి కొండలరావు, ఎం నరసింహా ఎం పెద్ద కోటేశ్వరరావు, ఎల్ పద్మారావు,కిరణ్ ఏసురత్నం ఏబీఎన్ చర్చి పెద్దలు ఎంఈఎఫ్ సభ్యులు ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రైవేటు కార్యక్రమంలో కదిరి పార్థసారథి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : సిఎస్ పురం గ్రామానికి చెందిన శ్రీరామ్ శ్రీను కుమార్తె వివాహం సందర్భంగా బుధవారం కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ కదిరి పార్థసారథి పామూరులోని శ్రీరామ్ శ్రీను నివాస గృహానికి వెళ్లి కాబోయే వధువును ఆశీర్వ దించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పామూరు మాజీ సర్పంచ్ డివి మనోహర్, శ్రీరామ్ శ్రీను, నాగం పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు.

మినుము, పెసర పంటలపై రైతులకు సూచనలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని వేముల, వేముల బంద గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ముందుగా మినుము, పెసర పంటలను పరిశీలించి రైతులకు తగు సూచనలు చేశారు. వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫరూక్ మాట్లాడుతూ మినుము, పెసర పంట పూత దశలో ఉన్నప్పుడు ఎకరానికి ఒక కేజీ19::19:19 లేదా13:0.45 ఎరువును పై పాటుగా పిచికారి చేయడం వలన పూత పిందే పెరిగే అవకాశం ఉందన్నారు. రైతులు తమ పంటలలో ఉన్న వివిధ పురుగులు తెగుళ్ళు గుర్తించడం కోసం కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ఎన్ పీ ఎస్ ఎస్ యాప్ ద్వారా సస్యరక్షణ చర్యలు తీసుకోవడం గురించి, యాప్ ద్వారా సస్యరక్షణ చర్యలు తీసుకోవడం గురించి, యాప్ విధానం గురించి రైతులకు వివరించారు.

రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలి

విశాలాంధ్ర-గిద్దలూరు : మండలంలో కొంగలవీడు మరియు తిమ్మాపురం గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఈ ఆధునిక వ్యవసాయంలో రైతులు అధిక దిగుబడుల కొరకు విచక్షణారహితంగా రసాయన ఎరువులు వాడటం వల్ల భూసారం దెబ్బతిని సూక్ష్మ పోషకాల లభ్యత క్షీణించి భూములు పాల చౌడు, కారు చౌడు నేలలుగా మారుతున్నాయి. భూమి ఆరోగ్య పరిరక్షణకు రైతులు రసాయన ఎరువులతో పాటు సేంద్రియ ఎరువులు,వానపాములు ఎరువులు, పశువుల ఎరువులు వంటి ఎరువులు వాడి సమగ్ర పోషక యాజమాన్యాన్ని చేపడితేనే అధిక దిగుబడులు వస్తాయని, సాంప్రదాయ సేంద్రియ ఎరువులైన పశువుల ఎరువు తగ్గినందువలన సేంద్రియ కొరతను తీర్చే పచ్చి ఆకు రొట్టెపైర్లు అయిన జీలుగులు, జనుములు, పిల్లిపెసర్లు పెంచి భర్తీ చేయవచ్చునని, " పచ్చి రొట్టె పైర్ల సాగు ఆవశ్యకత"ను రైతులకు తెలియజేశారు. గ్రామ సభ అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి ఫార్మర్ రిజిస్ట్రీ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాస రెడ్డి,గ్రామ వ్యవసాయ సహాయకులు కళ్యాణి, భవాని పాల్గొన్నారు.

రవాణా రంగం పరిరక్షణకు 'చలో పార్లమెంటు'ను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-గిద్దలూరు : రవాణా రంగం పరిరక్షణకై, కార్మిక చట్టాలు అమలు చేయాలని డీజిల్, పెట్రోల్ ధరలు, బీమా ప్రీమియం మరియు టోల్ చార్జీలను తగ్గించాలని, అసంఘటిత రవాణా రంగ కార్మికులకు సామాజిక భద్రత చట్టం చేయాలని, మోటార్ ట్రాన్స్పోర్ట్ యాక్టు సవరణను ఉపసంహరించుకోవాలని, కార్మికులకు ప్రమాద బీమా, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ నెల 24వ తేదీన ఆల్ ఇండియా ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో "చలో పార్లమెంట "ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రవాణా రంగా కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని ఆల్ ఇండియా ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఈరోజు స్థానిక కుమ్మరం కట్ట సెంటర్ నందు ఆటో స్టాండ్ దగ్గర ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు షేక్ రఫీ, రసూల్, నాగయ్య, సిద్దయ్య సిఐటియు నాయకులు డి తామస్ టి ఆవులయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎంపీజే ఆవిర్భావ వేడుకలు

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ ఆవిర్భవించి మార్చి 5 నేటికి 20 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణంలోని స్ఫూర్తి వెల్ఫేర్ మానసిక వికలాంగుల ఆశ్రమంలో యంపీజే ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీజే రాష్ట్ర అధ్యక్షులు షేక్ అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ ఎంపీజే గత 20 సంవత్సరాల నుండి నిరంతరం ప్రజా సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తుందని, అలాగే పీడితులకు అండదండగా ఉంటూ వారి గొంతుకగా న్యాయ సహాయం అందిస్తుందని, అదేవిధంగా దేశంలో రాష్ట్రంలో మతోన్మాద, ఫాసిస్టు శక్తుల ప్రాబల్యం పెరుగుతున్న దృష్ట్యా వారిని ఎదుర్కోవడానికి ప్రజలను చైతన్యవంతం చేస్తూ మత మతసామరస్యాన్ని కాపాడేందుకు అవిరళ కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం మానసిక వికలాంగులతో కేక్ కట్ చేయించి పండ్లు, ఫలహారాలు ఇవ్వడం జరిగింది. ఎండ తీవ్రత దృష్ట్యా ఫ్యాన్ లేక ఇబ్బంది పడుతున్న దృశ్యాన్ని చూసి కొత్త ఫ్యాన్ ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీజే పట్టణ అధ్యక్షులు షేక్ నాగూర్ మీరావలి, పట్టణ ఉపాధ్యక్షులు సయ్యద్ మస్తాన్ వలి, షేక్ అబ్బాస్, జిల్లా నాయకులు షేక్ అమీర్ పాల్గొన్నారు.

లక్ష్మమ్మ మృతికి ఎమ్మెల్యే ముత్తుముల సంతాపం

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని నరవ రోడ్డులోని ఆనంద నిలయం అపార్ట్మెంట్‌లో గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే దప్పిలి పాండురంగారెడ్డి సతీమణి మాజీ ఎంపీపీ లక్ష్మమ్మ (100) మంగళవారం సాయంత్రం స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకున్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అసెంబ్లీ సమావేశాల నుండి గిద్దలూరు చేరుకొని భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

మరొకరికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని ఉల్లగల్లు వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో జొన్నలగడ్డ చెన్నయ్య(50) మృతి చెందాడు. అదే బైక్ పై శివకోటి రెడ్డి ఉన్నాడు.అదే సమయంలో ఉల్లగల్లు గ్రామానికి చెందిన జిల్లెలమూడి సురేష్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల మేరకు పొదిలి మండలం ఉన్న గురవాయపాలెం గ్రామానికి చెందిన జొన్నలగడ్డ చెన్నయ్య, శివకోటిరెడ్డి ఒకే ద్విచక్ర వాహనంపై దర్శి వెళుతున్నారు. అదే సమయంలో ఉల్లగల్లు గ్రామానికి చెందిన జిల్లెలమూడి సురేష్ ద్విచక్ర వాహనంపై ఉలగల్లు వస్తున్నాడు. ఇరువురు ఎదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ఈ ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. వీరిలో జొన్నలగడ్డ చెన్నయ్య దర్శి ప్రభుత్వ వైద్యశాలకు తరలించే లోపే మృతి చెందాడు. శివ కోటిరెడ్డి, జిల్లెల్ల మూడి సురేష్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి.

వెలుగు యానిమేటర్స్ సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-వెలిగండ్ల : వెలుగు యానిమేటర్ సీఓఏ సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిఐటియు నాయకులు రాయల మాలకొండయ్య అన్నారు. బుధవారం స్థానిక వెలుగు కార్యాలయం ఆవరణలో యూనియన్ సమావేశం మాచర్ల వెంకట నాగలక్ష్మి అధ్యక్షతన జరిగినది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మారినప్పుడల్లా ఈవోఏలుమారుతున్నారని మార్పులు చేర్పులు సరైనది కాదని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని, గ్రాడ్యుటీ అమలు చేయాలని, కాల పరమతి సర్కులర్ రద్దు చేయాలని, కోర్టు ఉత్తర్వులు అమలు చేయాలని, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, 15 సంఘాల్లోపు ఉన్న ఈఓ.ఎల్కి పెండింగ్ వేతనాలు చెల్లించాలని,సంక్షేమ పథకాలు అమలు చేయాలని , పైసమస్యలపై దృష్టి సాధించి ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. అధ్యక్షులు, బి ఎల్ల అరుణ (అలేఖ్య) ప్రధాన కార్యదర్శి బి రాయల నాగేశ్వరి ఉపాధ్యక్షులు- భాగ్యలక్ష్మి కోశాధికారి - మాచర్ల వెంకట నాగలక్ష్మి సహాయ కార్యదర్శి-కే సునీత కమిటీ సభ్యులు-వరలక్ష్మి తదితరును ఎన్నుకోవడం జరిగింది.

చాట్ జీపీటీ, ఏఐ అంశాలపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో చాట్ జీపీటీ, ఏఐ అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా ఓపెన్ ఏఐ, చాట్ జీపీటీ అంశంలో నిష్ణాతులైన చక్కా బాల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రస్తుతం చాట్ జీపీటీ, ఏఐ టెక్నాలజీలు ప్రపంచాన్ని శాసిస్తున్నాయని, దాంట్లో ఉండే అవకాశాలను గురించి వివరించారు. విద్యార్థులు ఆయా టెక్నాలజీలను అర్థం చేసుకుని, వాటిలో నైపుణ్యం సంపాదించుకుంటే భవిష్యత్తు బాగుంటుందని ఆయన వివరించారు. ఈ సందర్భంగా క్విస్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ సూర్య కల్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ.. ప్రస్తుతం ఏఐ టెక్నాలజీలో అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని అన్నారు. క్విస్ విద్యార్థులకు ఎప్పటికప్పుడు మారుతున్న టెక్నాటజీని పరిచయం చేస్తూనే ఉంటామని అన్నారు. ఈ సందర్భంగా క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు బాలా ని ప్రశంసించి, ఆయనకు సన్మానం చేశారు. కార్యక్రమాన్ని సీఎస్ ఈ హెచ్ వోడీ బుజ్జిబాబు, ఏఐఎమ్ ఎల్ హెచ్ వోడీ డాక్టర్ జి.ఎల్. వి.ప్రసాద్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఐటీ హెచ్ వోడీ డాక్టర్ టి. సునిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'పేస్'లో డేటా విజులైజేషన్‌పై శిక్షణ

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగానికి సంబంధించిన విద్యార్థులకు డేటా విజువలైజేషన్ విత్ ట్యాబ్లుపై శిక్షణ కార్యక్రమం ముగిసినది. ఈ శిక్షణా కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా ఐశ్వర్య వివరించారు. ఈమె ప్రస్తుతం యంగ్ మైండ్ టెక్నాలజీస్ తిరుపతి నందు డేటా సైంటిస్ట్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. శిక్షణ కార్యక్రమంలో ఐశ్వర్య మాట్లాడుతూ ప్రస్తుతం సోషల్ మీడియా సాఫ్ట్వేర్ తదితర రంగాల నుండి ఉత్పన్నమవుతున్న డేటాను ఏ విధంగా ట్యాబ్లు సహాయంతో విశ్లేషించవచ్చో అదేవిధంగా కొన్ని ఈ కామర్స్ అప్లికేషన్స్ యొక్క పనితీరు సామర్థ్యాలను ట్యాబ్లు సహాయంతో వివరించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకే మూర్తి,కళాశాల మేనేజ్మెంట్ మద్దిశెట్టి కళ్యాణ్, డీన్ ఆఫ్ అకాడమిక్స్ సివి సుబ్బారావు, డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డాక్టర్ ఆర్ వీరాంజనేయులు,డీన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్స్ కె.రూప అక్కేష్, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎస్ గిరిబాబు, ఈవెంట్ కోఆర్డినేటర్ ఏ మౌనిక, కంప్యూటర్ సైన్స్ విభాగానికి సంబంధించిన విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

ఘనంగా మహిళా దినోత్సవ ఆటలపోటీలు

విశాలాంధ్ర-ఒంగోలు : అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని బుధవారం ఎన్జీవో సంఘ భవనం నందు ప్రకాశం జిల్లాలోని మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు నిర్వహించడం జరిగినది. ఈ ఆటల పోటీలకు అన్ని శాఖల్లోని మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ ఆటల పోటీలను ఆయుష్ శాఖ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ ఆర్. పద్మజాతి ప్రారంభించారు. మహిళా ఉద్యోగులకు లెమన్ అండ్ స్పూన్, మ్యూజికల్ చైర్స్, టగ్ ఆఫ్ వార్, వకృత్వ పోటీలు నిర్వహించడం జరిగింది. ఆటల పోటీలను ఎన్జీవో సంఘ అధ్యక్షులు కామ్రేడ్ శరత్ బాబు, ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి పర్యవేక్షించారు. ప్రకాశం జిల్లా మహిళా ఉద్యోగుల జిల్లా చైర్ పర్సన్ కామ్రేడ్ కోటేశ్వరమ్మ, కన్వీనర్ శిరీష ఆటల పోటీలు నిర్వహించారు. గురువారం టెన్నికాయిట్, సింగింగ్ కాంపిటీషన్, స్కిప్పింగ్, ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటేషన్ మొదలగు పోటీలు నిర్వహించడం జరుగుతుంది. జిల్లా సంఘ నాయకులు శివకుమార్, ఏడుకొండలు, ప్రసన్న, రామాంజనేయులు, విజయ్ పాల్గొని విజయవంతం చేశారు.

రైతులను వంచించేలా కేంద్ర ప్రభుత్వ పాలన

చుండూరి రంగారావు

విశాలాంధ్ర-ఒంగోలు : దేశంలోని రైతులను వంచించి, దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టడమే లక్ష్యంగా దేశంలో ప్రధాని మోడీ పాలన సాగిస్తున్నారని సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా కన్వీనర్, రైతుబంధు అవార్డు గ్రహీత చుండూరి రంగారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒంగోలులోని కలెక్టరేట్ కార్యాలయం ఎదుట సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక పాలనను నిరసిస్తూ బుధవారం ధర్నా నిర్వహించారు. ధర్నా కార్యక్రమానికి చుండూరి రంగారావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ దేశంలో ప్రజల తలసరి ఆదాయం గణనీయంగా పెరిగితే 82 కోట్ల మంది ప్రజలకు చౌక దుకాణాల ద్వారా ఆహార ధాన్యాలను ఎందుకు పంపిణీ చేస్తున్నారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. 2014 ఎన్నికలకు ముందు విదేశీ బ్యాంకులలో ఉన్న దేశీయ నగదును వెనక్కి తెచ్చి ప్రతి కుటుంబానికి రూ. 15 లక్షల వంతున పంపిణీ చేస్తానని, ఎన్నికలలో గెలిచి 10 సంవత్సరాలు దాటిన 15 పైసలు కూడా వేసిన దాఖలాలు లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2019 ఎన్నికలకు ముందు 2022 నాటికి దేశంలోని రైతాంగ ఆదాయం లెక్కింపు చేస్తానని ఎన్నికల హామీతో భ్రమింపజేసి ఓట్లు కొల్లగొట్టి, తిరిగి అధికారంలోకి వచ్చి వ్యవసాయ ఉత్పాదకాల ధరలను నూరు శాతానికి పెంచింది మీ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. దీంతో రైతుల ఆదాయం పెరగక పోగా, మరింత సంక్షోభంలోకి నెట్టి వేయబడ్డారన్నారు.

ఎప్పటికప్పుడు కొత్త భ్రాహ్మలలోకి ప్రజలు నిడుతూ, పాత హామీలకు తిలోచకాలు ఇస్తూ ప్రజలను మరింత మోసం చేస్తుంది బిజెపి ప్రభుత్వమని ధ్వజమెత్తారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి చిట్టిపాటి వెంకటేశ్వర్లు, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జుజురి జయంతి బాబు, పమిడి వెంకట్రావు, ఏపీ రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు కోడూరి కోటేశ్వరరావు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోనూరి వెంకటేశ్వర్లు, ఏఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం ఎస్ సాయి, ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎస్ డి సర్దార్, ఏపీ రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ లలిత కుమారి, పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు ఎల్ రాజశేఖర్, అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే హనుమంతరావు, అభ్యుదయ రచయిత పిన్నిక శ్రీనివాసరావు, పలువురు కార్మిక కర్షక నాయకులు పాల్గొని ఈనెల 10వ తేదీ గుంటూరులో జరిగే సంయుక్త కిసాన్ మోర్చా, కిసాన్ మజ్దూర్ మోర్చా ఆధ్వర్యంలో జరిగే రాష్ట్ర స్థాయి ధర్నాను జయప్రదం చేసేందుకు జిల్లా నుండి విరివిగా పాల్గొనేందుకు ప్రజల సమాయత్తం చేయాలని నిర్ణయించారు.

స్వచ్ఛంద సంస్థలకు సాకారం అందించాలి

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎగ్జికూటివ్ మెంబరు, మానవత స్వచ్ఛంద సేవాసంస్థ కన్వీనర్ కపురం శ్రీనివాసరెడ్డి స్థానిక డీఎస్పీ నాగరాజును కలిసి, మార్కాపురం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోవున్న యర్రగొండపాలెం, కంభం, దోర్నాల మండలాల పరిధిలో నూతనంగా ఏర్పాటుచేయబోతున్న "మానవత స్వచ్ఛంద సేవాసంస్థ' శాఖలకు తమ సంపూర్ణ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఆంధ్ర రాష్ట్రంలో 126 శాఖలతో, 95 వేల మంది సభ్యులతో అనేక సేవా కార్యక్రమాతో ప్రజలకు సేవజేస్తూ అందరి అభిమానాన్ని చూరగొంటున్న టువంటి విలువలతోగూడిన సంస్థ మన మానవత స్వచ్ఛంద సేవాసంస్థని కపురం శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ సంస్థ, చివరి మజిలీలలో అనాధవృద్ధులకు, దిక్కులేని శవాల దహన సంస్కారాలకు సహాయ సహకారాలను దించడమే ఈ సంస్థ ప్రధాన లక్ష్యం. "దుఃఖ సమయంలో వున్న వారికి, వారి చివరి కన్నీటిబొట్టునైనా ఆపగలిగే ప్రయత్నమే' ఈ సంస్థ మహోన్నతమైన లక్ష్యమని డీఎస్పీకి కపురం శ్రీనివాస రెడ్డి తెలిపారు.

రైజ్ కృష్ణ సాయి గ్రూప్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర- ఒంగోలు : బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల వారు నిర్వహించిన బెక్టాగన్ -2025 కల్చరల్, క్రీడా పోటీలలో ఒంగోలుకి చెందిన రైసు కృష్ణ సాయి గ్రూప్ విద్యాసంస్థల విద్యార్థులు తమ సత్తా చాటాడని కళాశాల సెక్రటరీ శిద్ధా హనుమంతరావు పేర్కొన్నారు. మహిళా కబడ్డీ పోటీలలో 12 టీములు పాల్గొనగా రైస్ కృష్ణ సాయి గ్రూప్ కు చెందిన విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. కళాశాల డాక్టర్ ఏవి భాస్కరరావు మాట్లాడుతూ కబడ్డీ క్రీడలలో విద్యార్థినులు ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలవడం హర్షదాయకమన్నారు. 12 మంది సభ్యులతో కూడిన కబడ్డీ టీం మహిళా కబడ్డీ టోర్నమెంట్లో ప్రథమ స్థానంలో నిలిచి నందుకు వారిని రైస్ రాగ చీఫ్ అడ్వైజర్ శిద్ధ ప్రవళిక విద్యార్థినులను అభినందించారు. విజేతలైన విద్యార్థులను కళాశాల గౌరవ చైర్మన్ ఇస్కాల చిన రంగన్నార్, గాంధీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కెవి సుబ్రహ్మణ్యం, ఫిజికల్ డైరెక్టర్ ఎస్ హిమ చంద్రబాబు, ఎన్ సుబ్బారావు అభినందించారు.

భవిష్యత్తులో ప్రాధాన్యత కోర్సులను గుర్తించాలి

ఏకేయూ అడ్మిషన్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ సోమ శేఖర విజ్ఞప్తి

విశాలాంధ్ర-ఒంగోలు : డిగ్రీ ఫైనల్ ఇయర్ పూర్తి చేసుకున్న విద్యార్థినీ విద్యార్థులు భవిష్యత్‌లో స్నాతకోత్తర స్థాయిలో ఏయే కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవాలో అనే విషయంపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఆంధ్ర కేసరి యూనివర్శిటీ డి.ఓ.ఏ విభాగం ఆధ్వర్యంలో బుధవారం ఒంగోలులోని శ్రీ నాగార్జున డిగ్రీ కళాశాల ప్రాంగణంలో "స్టూడెంట్ కెరీర్ గైడెన్స్ ఆన్ పీజీ కోర్సెస్ ఇన్ ఏ.కే.యూ" అనే అంశంపై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఆంధ్ర కేసరి యూనివర్శిటీ డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ ప్రొఫెసర్ జి.సోమ శేఖర అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ రానున్న విద్యాసంవత్సరం నందు పీజీ కోర్సుల్లో ప్రవేశానికి రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అన్ని సెట్‌లకు ఎంట్రన్స్ పరీక్షల నిమిత్తం నోటిఫికేషన్ జారీ చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఆంధ్ర కేసరి యూనివర్శిటీ నందు ప్రస్తుతం 13 కోర్సులు అందుబాటులో ఉన్నాయని, వాటికి సంబంధించి ప్రవేశాల కోసం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఏ.సి.ఈ డాక్టర్ అంచుల భారతీ దేవి, ఏ.కే.యూ డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ ప్రొఫెసర్ జి సోమ శేఖర, ఆంధ్ర కేసరి యూనివర్శిటీకి చెందిన సహాయ ఆచార్యులు డాక్టర్ ఆర్.శ్రీనివాస్ (సోషల్ వర్క్ విభాగం), డాక్టర్ ఈత ముక్కల(కెమిస్ట్రీ డిపార్టుమెంటు), కోలా సాయి బాబు(కంప్యూటర్స్ డిపార్టుమెంటు), శ్రీ నాగార్జున డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.యోగయ్య చౌదరిలతో బాటు ఏ.కే.యూ. డి.ఓ.ఏ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

బస్సును ఢీకొన్న టిప్పర్

విశాలాంధ్ర-పర్చూరు: బస్సును టిప్పర్ ఢీకొని పలువురికి తీవ్రగాయాలైన సంఘటన మంగళవారం రాత్రి జరిగింది. వివరాల ప్రకారం పర్చూరు నుండి ఆర్టీసీ బస్సు చిలకలూరిపేట వైపు వెళుతుండగా చిలకలూరిపేట వైపు నుండి టిప్పర్ లారీ పర్చూరు వైపు వస్తున్న సమయంలో పేట రోడ్డులోని దేవరపల్లి రోడ్డు వద్ద బస్సును టిప్పర్ వేగాన్ని నియంత్రికలేక ఢీకొన్నది. బస్సులోని ప్రయాణికులలో ముగ్గురుకు తీవ్రగాయాలవ్వగా డ్రైవర్‌కు కాలు విరిగింది. మిగిలిన వారికి స్వల్పగాయాయి. క్షతగాత్రులను 108 వాహనంలో పర్చూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఎస్సై మాల్యాద్రి సంఘటన స్థలాన్ని చేరుకొని వివరాలు నమోదు చేసి విచారణ చేపట్టారు.

పంట మార్పిడి విధానంతోనే తెగుళ్ళ నివారణ

విశాలాంధ్ర-పర్చూరు: రైతులు శనగలో వచ్చు తెగుళ్ళ నివారణకు పంట మార్పిడి విధానం అవలంబించాలని సహాయ వ్యవసాయ సంచాలకులు నాగభైరు మోహనరావు తెలిపారు. మండలంలోని అన్నంభోట్ల వారిపాలెం, తన్నీరువారిపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఆయన మాట్లాడుతూ శనగ పంటకు బదులుగా జొన్న, మొక్క జొన్న, సజ్జ పంటలు వేయటం వలన ఎండు తెగులు ఆశించు శిలీంధ్రాలు నశిస్తాయని తెలిపారు. శనగ పంటకు విత్తనశుద్ధి చేయాలని, భూమిలో పశువుల ఎరువుకు ట్రైకోడెర్మావిరిడీ మందును ఎకరానికి 4 కేజీలు కలిపి చల్లాలని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రామ్మోహనరెడ్డి, వీఏఏలు హేమవర్షిని, లావణ్య, రైతులు ఉన్నారు.

బాల్యవివాహాలు చట్ట రీత్యానేరం

విశాలాంధ్ర - యద్దనపూడి : బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, బాల్యవివాహరహిత భారత్ ఏర్పాటు చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సీహెచ్ సుజాత అన్నారు. మండలంలోని యనమదల గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించా రు. గ్రామంలో బాల్య వివాహాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. పోషకాహార విలువలపై పిల్లలకు తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు కే సుబ్బలక్ష్మి ,వి శివలక్ష్మి, సిహెచ్ సౌభాగ్యం, ఆశ వర్కర్ల గాయత్రీ, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

త్వరలో కుట్టు శిక్షణ తరగతులు: ఎంపీడీవో

విశాలాంధ్ర - రేపల్లె : మహిళలకు త్వరలోనే కుట్టు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శోభారాణి తెలిపారు. జిల్లా వెనుకబడిన తరగతులు సేవ సహకార సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు కుట్టు శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు. బీసీ , ఈడబ్ల్యూఎస్, ఈ బీసీలకు సంబంధించి రెడ్డి, కమ్మ, ఆర్యవైశ్య క్షత్రియ బ్రాహ్మణ సామాజిక వర్గాలకు చెందిన మహిళలు దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. 90 రోజుల శిక్షణ అనంతరం కుట్టు మిషన్లు అందజేస్తారని తెలిపారు. ఈనెల 7వ తేదీ లోపు వివరాలను సమీప సచివాలయంలో పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. అర్హులైన మహిళలందరూ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

వ్యవసాయ సహకార సంఘాలను బలోపేతం చేయాలి

కలెక్టర్ జె.వెంకటమురళి

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా వాణిజ్య వ్యాపార లావాదేవీలు నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి కోపరేటివ్ డెవలప్మెంట్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కోపరేటివ్ డెవలప్మెంట్ కమిటీల ద్వారా వాణిజ్య కార్యకలాపాలు చేపట్టడానికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను బలోపేతం చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. డిస్ట్రిక్ట్ కో-ఆపరేటివ్ డెవలప్‌మెంట్ కమిటీల ద్వారా వాణిజ్య కార్యకలాపాలు నిర్వహించడానికి అవసరమైన అనుమతులను సంబంధిత శాఖల ద్వారా తీసుకోవాలని చెప్పారు. డిస్ట్రిక్ కో-ఆపరేటివ్ డెవలప్‌మెంట్ కమిటీల ద్వారా మల్టీపర్పస్ గోడౌన్‌లను నిర్మించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అలాగే పెట్రోల్ బంకులు, ఫెర్టిలైజర్స్ షాపులు, జనరిక్ మందుల షాపులు నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. డిస్ట్రిక్ కోపరేటివ్ డెవలప్మెంట్ కమిటీల ద్వారా ధాన్యం సేకరణ కేంద్రాలు, వే బ్రిడ్జిలను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో రికార్డుల కంప్యూటరీకరణ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధి కారి సిహెచ్.శ్యాంసన్ , వ్యవసాయ శాఖ జెడి రామకృష్ణ, పశుసంవర్ధక శాఖ జెడి వేణుగోపాల్, గుంటూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ సి.ఇ.ఓ ఫణి కుమార్, ప్రకాశం జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ సి.ఇ. ఓ బిందు పాల్గొన్నారు.

జగన్ హుందాతనంగా వ్యవహరించాలి

జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్డాణం మార్కండేయులు

విశాలాంధ్ర - రేపల్లె : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి బుధవారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో జనసేన అధ్యక్షులు డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్డాణం మార్కండేయులు తీవ్రంగా ఖండించారు. జగన్ మాట్లాడిన మాటలు ఆయన హుందాతనానికి తగ్గట్టుగా లేదన్నారు. కార్పొరేటర్ కు తక్కువ ఎమ్మెల్యేకు ఎక్కువ అంటూ పవన్ కళ్యాణ్‌ను అవహేళనగా మాట్లాడిన జగన్మోహన్ రెడ్డికి ఎన్నికలలో ప్రజలు తగిన గుణపాఠం చెప్పి 11 సీట్లకే పరిమితం చేసినప్పటికీ పద్ధతి మార్చుకోకుండా అనుచితంగా పవన్ కళ్యాణ్ పై వ్యాఖ్యలు చేయడం ఆయన దిగజారుడు రాజకీయానికి నిదర్శనంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 14వ తేదీన పిఠాపురంలో జరుగుతున్న జనసేన పార్టీ ఆవిర్భావ సభ జయప్రదం చేయాలని కోరుతూ బాపట్ల జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం నాడు వేమూరు, రేపల్లె, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. జనసేన పార్టీ సమన్వయకర్త ఎం భాస్కరరావు నాయకులు పూసదపు నాని, పేరంశెట్టి వాసు,బత్తుల మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి గురుబ్రహ్మేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు ఆర్ మహేష్, దేవగిరి శంకర్ సాయి, రేపల్లె, నగరం, నిజాంపట్నం, చెరుకుపల్లి, మండలాల పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేదిద్దాం... పర్యావరణాన్ని కాపాడుదాం

విశాలాంధ్ర - రేపల్లె : పట్టణంలోని ప్రజలు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని ఆపివేసి పర్యావరణాన్ని కాపాడాలని మునిసిపల్ కమీషనర్ కె. సాంబశివరావు పుర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా బుధవారం మునిసిపల్ కార్యాలయంలో పట్టణంలోని హోటల్స్, కిరాణా, హోల్‌సేల్ ప్లాస్టిక్ షాప్ ల యజమానులతో సమావేశం జరిగింది.నిత్య జీవితంలో మనం వాడే ప్లాస్టిక్ వలన ప్రజలు క్యాన్సర్ బారినపడుతున్నందున, భావితరాల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని అప్రమత్తంగా ఉండాలని కమీషనర్ కోరారు.ఈ కార్యక్రమంలో శానిటరి ఇనిస్పెక్టర్ ఆకురాతి రామచంద్ర రావు, శానిటేషన్ సెక్రటరీలు సురేంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర సస్య రక్షణ చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల మండలంలోని కావూరివారి పాలెం, దేవినూతల గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. రైతు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య గురించి మండల వ్యవసాయ అధికారి ఐ సుమతి అవగాహన కల్పించారు. ఏడీఏ రత్న కుమారి మిర్చి పంటలో సమగ్ర సస్య రక్షణ చర్యలపై అవగాహన కల్పించారు.రైతులు ఆధార్ నెంబర్, ఆధార్ అనుసంధానిత ఫోన్ నెంబర్, భూమి రికార్డుల వివరములతో రైతు సేవా కేంద్రం లోని సిబ్బందిని సంప్రదించి గుర్తింపు సంఖ్య పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు లాలం ఏమెల్య, రైతులు పాల్గొన్నారు.

సింగరకొండ తిరునాళ్ల సమన్వయ కమిటీ సమావేశం

విశాలాంధ్ర - అద్దంకి : ఈనెల 14న జరగనున్న సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి 70వ వార్షిక తిరునాళ్ల ఏర్పాట్లకు సంబంధించి గురువారం సింగరకొండలోని టిటిడి కళ్యాణమండపం నందు వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల తహసీల్దార్ శ్రీ చరణ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి చీరాల ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, డి.ఎస్.పి మోయిన్ హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. సమావేశానికి అధికారులు, సిబ్బంది హాజరు కావాలని తహసీల్దార్ కోరారు.

రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలి

విశాలాంధ్ర - యద్దనపూడి : రైతులు తమ పొలాలలో మట్టి నమూనాలు తీసి భూసార పరీక్షలు చేయించుకోవాలని వ్యవసాయశాఖ అధికారి ఎన్. మేరమ్మ అన్నారు. మండలంలోని సురవరపుపల్లె, అనంతవరం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి భూసార పరీక్షలు చేయించుకోవాలని, అధికారులను సంప్రదించి సిఫారసు మేరకు ఎరువులు వాడుకొని భూమి కాపాడుకోవాలని బీడు భూములను జిప్సంతో బాగు చేసుకోవాలన్నారు. భూమి ఆరోగ్యాన్ని కాపాడవలసిన బాధ్యత రైతుపై ఉంటుందని,రసాయన ఎరువుల వాడకం తగ్గించాలన్నారు. పొగాకులో వచ్చు తెగుళ్ళ నివారణకు అధికారులు సూచనల మేరకు మందులు వాడుకోవాలన్నారు. గుదే తారక రామారావు, కొరటాల వంశీకృష్ణ, కోయ సతీష్, కొరిటాల వీరయ్య చౌదరి, నర్రా చంద్రశేఖర్ ,నిమ్మల సాంబశివ రావు, పోపూరి హనుమంతరావు, పోపూరి సాంబశివ రావు, ఆర్ మధుప్రియ, పాల్గొన్నారు.

వైన్ షాపులకు నేడు లాటరీ

విశాలాంధ్ర - వేమూరు : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గీత కులాలకు కేటాయించిన మద్యంషాపుల కేటాయింపు లాటరీ గురువారం బాపట్ల జిల్లా కలెక్టర్ చేతులమీదుగా బాపట్లలో జరుగుతుందని ఎక్సైజ్ సీఐ రవికుమార్ తెలియజేశారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు 6వ తేదీ ఉదయం 8 గంటలకు కలెక్టరేట్ హాల్లో హాజరుకావాలని ఆయన తెలిపారు.

లెజెండర్ 4/4 ను పరిచయం

విశాలాంధ్ర-ఒంగోలు: అధిక పనితీరు, సాహసోపేతమైన మరియు స్టైలిష్ ఎస్‌యువి లకు పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చటానికి, టొయోటా కిర్లోస్కర్ మోటర్ (టికెఎం) బుధవారం టొయోటా లెజెండర్ 4/4 యొక్క మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ (ఎంటి) వేరియంట్‌ను ప్రవేశపెట్టింది. థ్రిల్ కోరుకునే డ్రైవింగ్ ప్రేమికుల కోసం రూపొందించబడిన ఈ కొత్త వేరియంట్, శక్తి, లగ్జరీ మరియు అత్యాధునిక సాంకేతికత యొక్క పరిపూర్ణ సమ్మేళనాన్ని అందిస్తుంది. లెజెండర్, 2021లో అధునాతన 4/4 సామర్థ్యాలతో భారతదేశంలోకి అడుగుపెట్టింది. లెజెండర్ 4/4 మీ లో 2.8లీటర్ల డీజిల్ ఇంజిన్ ఉంది, ఇది 204 పిఎస్ పవర్ మరియు 420 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. 6-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ ఖచ్చితత్వాన్ని పెంచుతుంది, టొయోటా యొక్క అధునాతన 4/4 టెక్నాలజీ డ్రైవర్లకు విభిన్న ఆఫ్-రోడ్ ఎస్కేప్‌లకు ఆదర్శవంతమైన సహచరుడిగా చేస్తుంది. లెజెండర్ 4ఎంటి పరిచయం గురించి సేల్స్-సర్వీస్-యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ వరీందర్ వాధ్వా మాట్లాడుతూ "మా విలువైన కస్టమర్ల అభివృద్ధి చెందుతున్న డిమాండ్లు మరియు ప్రాధాన్యతలకు ప్రతిస్పందనగా ప్రత్యేకంగా రూపొందించబడిన టొయోటా లెజెండర్ యొక్క కొత్త గ్రేడ్‌ను ఆవిష్కరించడం మాకు చాలా ఆనందంగా ఉంది. ప్రీమియం ఎస్‌యువి ఎక్సలెన్స్ యొక్క సరిహద్దులను మేము అధిగమించేటప్పుడు మార్కెట్లో కీలకమైన అంతరాన్ని పరిష్కరిస్తున్నామని మేము విశ్వసిస్తున్నాము" అని అన్నారు. లెజెండర్ 4/4 ఎంటి కోసం బుకింగ్‌లు ఇప్పుడు తెరిచి ఉన్నాయి. కస్టమర్లు తమ సమీప టొయోటా డీలర్‌షిప్‌ను సందర్శించవచ్చు లేదా టొయోటా భారత్ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చు అని తెలిపారు.

సాంస్కృతిక కళాజాతలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - సింగరాయకొండ : ఒంగోలులో ఈ నెల 16 న జరుగు మాలల సాంస్కృతిక కళా జాతరలను జయప్రదం చేయాలని మాల మహాసభ జాతీయ అధ్యక్షులు మాన్య మల్లెల వెంకటరావు సింగరాయకొండ మండలంలోని జై భీమ్ పీపుల్స్ జెఎసి కార్యాలయంలో జాతీయ అధ్యక్షులు అంబటి కొండలరావు అధ్యక్షతన బుధవారం కరపత్రాలు విడుదల చేశారు.

మంచినీటి పైపులైన్ మరమ్మతులు పూర్తి చేయాలి

ఆర్డబ్ల్యు ఎస్ఈ అనంతరాజు

విశాలాంధ్ర - బల్లికురవ : వేసవి దృష్ట్యా గ్రామాలలో తాగునీటి ఎద్దడి లేకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు ఆర్డబ్ల్యు ఎస్సీ ఎం అనంతరాజు అన్నారు. బుధవారం మండల పరిధిలోని అంబడిపూడి గ్రామంలోని మంచినీటి చెరువును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లోని మంచినీటి చెరువులు తాగునీటి పైపులైన్లు మరమ్మతులు ఏమైనా ఉంటే త్వరితగతిన పూర్తిచేయాలన్నా రు. వేసవి దృష్ట్యా గ్రామాలలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు అధికారులు ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకొని గ్రామాలలోని తాగునీటి చెరువులన్నీ సాగర్ జలాలతో నింపాలన్నారు. తాగునీటి చెరువులు మంచినీటి ట్యాంకులు కుళాయిలు వద్ద ఎప్పటికప్పుడు బ్లీచింగ్ చల్లుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఇటీవల అంబడిపూడి తాగునీటి చెరువు కట్టపై ఉన్న చిల్ల చెట్లు తొలగించి గ్రావెల్ తోలడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈయన వెంట డిఇ ఏ శ్రీనివాసులు, ఏఈ బి గిరి నాయక్, అంబడిపూడి గ్రామ మాజీ సర్పంచ్ మందలపు సుధాకర్ తదితరులు ఉన్నారు.

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు

విశాలాంధ్ర - బాపట్ల : మహిళా సాధికారత వారోత్సవాలలో భాగంగా జిల్లాలోని పాఠశాల, కళాశాలల విద్యార్థులకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని పాఠశాల, కళాశాలలో లింగ సమానత్వం అనే అంశం పై చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని, తమ సృజనాత్మకతతో సమానత్వాన్ని ప్రతిబింబించే చిత్రాలను గీయడం జరిగింది. మహిళా పురుష సమానత్వంపై విద్యార్థుల అవగాహన పెంచేలా ఈ పోటీలు ఉపయుక్తంగా నిలిచాయి. విద్యార్థులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ ప్రాముఖ్యతను వివరించి, సమాజంలో మహిళల పాత్ర, రక్షణ, హక్కుల గురించి అవగాహన కల్పించడమే ఈ పోటీల ముఖ్య ఉద్దేశ్యంగా చేపట్టారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా అధికారులు, పోలీస్ శాఖ మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎల్లవేళలా పోలీస్ సిబ్బంది సహాయం, సహకారాలు ఉంటాయని, మహిళలు చిన్నారులకు అత్యవసర సమయంలో సహాయం కొరకు హెల్ప్‌లైన్ నెంబర్లు చైల్డ్ హెల్ప్ లైన్:1098, ఉమెన్ హెల్ప్ లైన్: 181, పోలీస్ హెల్ప్ లైన్:100, 112, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్:1930లకు కాల్ చేసి పోలీసులు సహాయం పొందాలన్నారు.

మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

కలెక్టర్ వెంకటమురళి

విశాలాంధ్ర - బాపట్ల : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని బాపట్ల జిల్లాలో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. మహిళా దినోత్సవం ఏర్పాట్లపై అనుబంధ శాఖల జిల్లా అధికారులతో బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా ఉద్యోగులకు ముందస్తుగా క్రీడా పోటీలు నిర్వహించాలని కలెక్టర్ చెప్పారు. విజేతలైన వారికి బహుమతులు ప్రదానం చేయాలన్నారు. జిల్లాస్థాయిలో వేడుకలు వైభవంగా నిర్వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మహిళ దినోత్సవానికి ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలన్నారు. విభిన్న రంగాలలో అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్న మహిళలను గుర్తించి పురస్కరించాలన్నారు. మహిళల అభ్యున్నతికి రుణాల పంపిణీ ప్రక్రియ చేపట్టాలన్నారు. డి ఆర్ డి ఏ, మెప్మా పరిధిలోని పొదుపు సంఘాలకు విరివిగా రుణాలు ఇవ్వాలన్నారు. మహిళలు ఆర్థిక ఎదుగుదలకు చేయూత నివ్వాలన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు నిర్వహిస్తున్న మహిళలను గుర్తించి, అలాంటి వారిని ప్రోత్సహిస్తూ బహుమతులు ఇవ్వాలన్నారు. వేడుకల కార్యక్రమాలకు హాజరయ్యే మహిళలందరికీ తాగు నీరు, అల్పాహారం ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పి విఠలేశ్వర్, డిఆర్‌డిఏ పిడి పద్మ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజ యమ్మ, మోడల్ అధికారి నాగిరెడ్డి, పాల్గొన్నారు.

ఆదిమూలపు సురేష్‌కు సత్కారం

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మాజీ మంత్రి వైఎస్ఆర్సిపి పిఎసి మెంబర్ ఆదిమూలపు సురేష్ ను సింగరాయకొండ క్యాంపు కార్యాలయంలో బుధవారం జిల్లా వైసిపి మహిళా విభాగం అధ్యక్షురాలు సంతనూతలపాడు జడ్పీటీసీ దుంపా రమణమ్మ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. మాజీ మంత్రికొండేపి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్‌ఛార్జి ఆదిమూలపు సురేష్‌ను ఈ నెల 8వ తేదీన ప్రకాశం జిల్లా వైసీపీ కార్యాల యంలో జరగబోయే మహిళా దినోత్సవ కార్యక్రమానికి ఆహ్వా నించారు. సంతనూతలపాడు మండల వైసీపీ మండలఅధ్యక్షులు దుంపా చెంచిరెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు దుంపా యలమందారెడ్డి, వైసీపీ మహిళా నేత కుంచాల రమణ మ్మ కొండపి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు వసంతరావు, నియోజక వర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు ప్రభు దాస్, జిల్లా బూత్ కమిటీ విభాగం అధ్యక్షుడు పుట్టా వెంకటరావు పాల్గొన్నారు.

విద్యుత్ ప్రభలకు పోలీసుల అనుమతి తప్పనిసరి

సీఐ ఆరాధ్యుల సుబ్బరాజు

విశాలాంధ్ర - అద్దంకి : ఈనెల 14న జరగనున్న సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి 70వ వార్షిక తిరునాళ్ల ఉత్సవాలకు ప్రభలు ఏర్పాటు చేయుచున్న నిర్వాహకులు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సీఐ ఆరాధ్యుల సుబ్బరాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సిఐ మాట్లాడుతూ ప్రభలు ఏర్పాటు చేయువారు పదిమందితో కమిటీగా ఏర్పడాలన్నారు. తిరునాళ్లలో అసభ్యకర మాటలు, రెచ్చగొట్టే ప్రసంగాలు చేయరాదన్నారు, ఈనెల 6లోపు ప్రభలకు అనుమతులు తీసుకోవాలన్నారు. పోలీసుల నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

మల్లేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ.1,31,828

విశాలాంధ్ర - అద్దంకి : మండలంలోని మణికేశ్వరం గ్రామంలో ఉన్న శ్రీ భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి ఆలయ హుండీ కానుకలను బుధవారం సిబ్బంది లెక్కింపు నిర్వహించారు. మార్చి 2024 నుండి ఈ ఏడాది మార్చి ఐదు వరకు హుండీ కానుకలను లెక్కించగా 1 లక్షా 31వేల828 రూపాయలు ఆదాయం దేవస్థానానికి వచ్చినట్లు దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఈవో గుంటుపల్లి వాసు పాల్గొన్నారు.

రైతులకు సబ్సిడీపై యంత్ర పరికరాలు

విశాలాంధ్ర - అద్దంకి : వ్యవసాయ యాంత్రికరణతో సాగు ఖర్చులు తగ్గించుకోవచ్చని మండల వ్యవసాయాధికారి కే వెంకటకృష్ణ రైతులకు సూచించారు. బుధవారం మండలంలోని గోపాలపురం, దేనువకొండ గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఏవో మాట్లాడుతూ రాయితీపై యంత్ర పరికరాలు అందిస్తామన్నారు. పంట వ్యర్థాలను కాల్చకుండా భూమిలో కలియదునాలని తద్వారా భూమిలో కర్బన శాతం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు వీరేష్, వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు మద్యం షాపు లాటరీ

విశాలాంధ్ర - పర్చూరు : నూతన మద్యం పాలసీలో భాగంగా గౌడ కులస్తులకు ఇంకొల్లు మండలంలో ఒక షాపు కేటాయించడం జరిగిందని ఎక్సైజ్ సీఐ భుజంగరావు బుధవారం ప్రకటనలో తెలిపారు. మొత్తం 32 దరఖాస్తులు వచ్చాయని గురువారం ఉదయం ఎనిమిది గంటలకు బాపట్ల కలెక్టరేట్ ప్రాంగణంలో షాపుకు లాటరీ నిర్వహిస్తారన్నారు. దరఖాస్తుదారులు ఎంట్రీ పాస్, కాస్ట్ సర్టిఫికేట్ అప్లికేషన్‌తో హాజరు కావాలని సీఐ భుజంగరావు తెలియజేశారు.

పెసర పంటను నిల్వ చేయండి

విశాలాంధ్ర - చెరుకుపల్లి : అపరాల కోతలు ముమ్మరంగా సాగుతున్నాయని మండల వ్యవ సాయ అధికారి ఏ మహేష్ బాబు అన్నారు. బుధవారం చెరుకు పల్లి, గుళ్ళపల్లి రైతు సేవా కేంద్రా ల పరిధిలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు జాగ్రత్తగా నిల్వ చేసుకోవాలన్నారు. లేకుంటే పురుగు బట్టే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. మినుములు ఎకరాకు 4 నుండి 7 బస్తాల వరకు దిగుబడి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈ కేవైసీ ఈనెల ఆరవ తేదీలోగా పూర్తి చేసుకోవాలని తెలిపారు. గ్రామ వ్యవసాయ సహాయకులు నరేంద్ర, మౌనిక, సాయి కృష్ణారెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు.

కుల వృత్తులతో సమావేశం

విశాలాంధ్ర - తాళ్లూరు: ఆదరణలో బీసీ కార్పోరేషన్ ద్వారా అందించనున్న పనిముట్ల నాణ్యత, ధర విషయాలను లబ్దిదారులే తెలియ చేయాలని ఎంపీడీఓ హనుమంతరావు కోరారు. స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశపు మందిరంలో బుధవారం కుల వృత్తులు, సంబంధిత సంఘ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఆధునిక పని ముట్లు వాటి నాణ్యత కంపెనీల ఎజెన్సీల వివరాలు సభ్యులు స్వయంగా ఇవ్వాలని కోరారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన పరికరాలతో నాణ్యత లేదనే ఆరో పణలు రావటంతో లబ్ధిదారుల నుంచే సమాచారం సేకరిస్తున్నట్లు చెప్పారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

విశాలాంధ్ర - సంతనూతలపాడు : విద్యార్థుల పట్ల చదువుతోపాటు ఆరోగ్యంతమైన ప్రశాంతత కల్పించాలని జి సి డి ఓగర్ల్స్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ కె హేమలత అన్నారు. మండలం మండలంలోని పేర్నమిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను బుధవారం మధ్యాహ్న భోజన పథకాన్ని గర్ల్స్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ కె. హేమలత సందర్శించి పరిశీలించారు. మధ్యాహ్నం భోజనాన్ని రుచి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు విద్యతో పాటు ఆరోగ్యం పలు సూచనలుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కెరీర్ హెల్త్ కౌన్సిలర్ కె అనిల్ ప్రధానోపాధ్యాయురాలు వి పార్వతి శాంతి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

పొగాకు బ్యారన్ దహనం

విశాలాంధ్ర-పెద్దారవీడు: మండలం బద్వీడు చెర్లోపల్లి గ్రామంలో బుధవారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదం సంభవించి పొగాకు బ్యారన్ దగ్ధమైంది. ఈ ప్రమాదంలో రూ.3 లక్షలు మేర నష్టం వాటిల్లినట్టు బాధిత రైతులు మూల శ్రీనివాసరెడ్డి తండ్రి కోటిరెడ్డి తెలిపారు.వారు తెలిపిన వివరాల ప్రకారం. బుధవారం మధ్యాహ్నం వరకు చేలో పనిచేసి అనంతరం భోజనానికి ఇంటికి వెళ్లారు. మధ్యాహ్నం 3 గం సమయం లో ఎవరు లేని సమయం బ్యారన్ నుంచి మంటలు ఎగసిపడి పొగాకు సహా బ్యారన్ మొత్తం కాలిబూడిదైంది. మంటలు పరిసర ప్రాంతానికి వ్యాపించకుండా స్థానికుల సహాయంతో అదుపుచేసేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోవడంతో మార్కాపురం నుంచి నుంచి అగ్ని మాపక సిబ్బంది దోర్నాల వెళుతున్న సందర్భంగా చూసి అనంతరం సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. అప్పటికే బ్యారన్ పూర్తిగా మంటల్లో కాలిపోయిందని, ప్రమాదం ఏవిధంగా జరిగిందో కూడా అర్థం కావడం లేదని బాధితులు వాపోయారు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఈ ప్రమాదం చేసి ఉంటారని ఆరోపిస్తున్నారు. గ్రామ రైతులు ఆ రైతు దుస్థితి చూసి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-పీసీపల్లి : అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకుని పీసీపల్లి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై జి కోటయ్య మండలంలోని పలు పాఠశాలలో కళాశాలలో విద్యార్థినులకు వ్యాచరచన పోటీలు నిర్వహించారు. విజేతలుగా నిలిచిన బాలికలకు ఈనెల 8వ తేదీన మహిళా దినోత్సవం సందర్భంగా బహుమతులు ప్రధానంప్రదానం చేయనున్నట్లుగా తెలిపారు. విజేతలగా నిలిచిన విద్యార్థినీ విద్యార్థులను కనిగిరి డి.ఎస్.పి సీఐ పీసీపల్లి ఎస్ఐ అభినందనలు తెలియజేశారు.

హుస్సేన్ మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

ఘన నివాళులు అర్పించిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర-పొన్నలూరు : సిపిఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ షేక్ హుస్సేన్ మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సీపీఐ నెల్లూరు జిల్లా సహాయ కార్యదర్శి పి. మాలకొండయ్య, ప్రకాశం జిల్లా సీపీఐ కార్యవర్గ సభ్యులు కొత్తపట్నం (ఎంపీటీసీ) ఆర్. వెంకట్రావు, కార్య వర్గ సభ్యులు వై.రవీంద్రబాబు, కుర్రా వీరారెడ్డి, ఎస్టీయూ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు సి.హెచ్. ఆదినారాయణ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని తిమ్మపాలెం గ్రామంలో ఆయన భౌతికకాయాన్ని సందర్శించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కార్మికులు, కర్షకులు, పేద ప్రజల అభ్యున్నతి కోసం 50 ఏళ్ల పాటు ప్రజా పోరాటాలలో పాల్గొని నేడు మన మధ్యలో లేకపోవడం బాధాకరం అన్నారు. సీపీఐ అగ్ర నేతలు గుజ్జుల యల్లమందారెడ్డి, సరళాదేవిల ప్రజా పోరాటాలు, వారి ఉపన్యాస ప్రభావానికి ఆకర్షితులై కమ్యూనిస్టు పార్టీలో చేరాడన్నారు. భిలాయ్‌లో ఉద్యోగం చేస్తున్న సందర్భంలో ట్రేడ్ యూనియన్ ఉద్యమాలకు ఆకర్షితుడై ఏఐటీయూసీ ట్రేడ్ యూనియన్ నాయకుడిగా కొనసాగి కార్మికుల హక్కుల పరిరక్షణకు విశేష కృషి చేశారన్నారు. కార్మికుల హక్కుల హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తున్న సమయంలో ప్రభుత్వం కుట్రపన్ని హుస్సేన్ ను ఉద్యోగం నుంచి శాశ్వతంగా తొలగించడం జరిగినది. కమ్యూనిస్టులపై నిషేధం కొనసాగుతున్న సమయంలో కొందరు ఆంధ్రప్రదేశ్ నుండి భిలాయి వెళ్లారు. ఆ సమయంలో హుస్సేన్ కమ్యూనిస్టు పార్టీ నాయకులకు సహాయకారిగా పనిచేశారు. హుస్సేన్‌ను ఉద్యోగం నుంచి తొలగించిన తర్వాత అనేక ఆటుపోట్లను ఎదుర్కొని నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి చివరి వరకు సీపీఐ ఎర్రజెండా కిందనే నడిచారు. హుస్సేన్ తన జీవన ప్రయాణంలో కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయటానికి తన శక్తి మేర పనిచేశారు. ఆయన కుమారులు హుస్సేన్, గులాం ఇద్దరూ సీపీఐ పార్టీలోనే పనిచేస్తున్నారు. ఆయనకు ఘన నివాళులర్పిస్తూ ఆయన ఆశయాలను కొనసాగిస్తామన్నారు. కనిగిరి సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ యాసిన్, సీపీఐ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి సురేష్ బాబు, ప్రజానాట్యమండలి నాయకులు ఆర్. రామకృష్ణ, సిపిఐ సిఎస్ పురం మండల కార్యదర్శి షేక్. పెద మస్తాన్, టంగుటూరు మండల కార్యదర్శి ప్రభాకర్, టి ఆర్ ఆర్ డిగ్రీ కాలేజ్ జె.నాగరాజు పాల్గొన్నారు.

సీపీఆర్‌పై పోలీసులకు అవగాహన

విశాలాంధ్ర - కనిగిరి: స్థానిక పోలీస్ స్టేషన్ లో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం అధ్యక్షులు ఎస్.కె నాయబ్ రసూల్, ప్రధాన కార్యదర్శి ఈర్ల విజయరామరాజు ఆధ్వర్యంలో సీపీఆర్ పై డీఎస్పీ ఈశ్వర్ సాయి యశ్వంత్ బుధవారం అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కృష్ణ చైతన్య కార్డియాక్ సెంటర్ వైద్యనిపుణులు డాక్టర్ కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో పోలీసులకు అవగాహన కల్పించారు. సీపీఆర్ విధానంతో గుండెపోటు, గుండెకు సంబంధించిన వివిధ రకాల సమస్యలతో ప్రాణాపాయ సమయంలో ప్రథమ చికిత్స చేసి ఏ విధంగా మనిషిని రక్షించాలో మొదలగు విషయాలపై అవగాహన కలిగించారు. ఏదైనా ప్రమాదవశాత్తు ఒక వ్యక్తి స్పృహ కోల్పోయిన పడిపోయిన హార్ట్ ఎటాక్ వచ్చిన వెంటనే అటువంటి వ్యక్తికి పునర్జీవం ఏ విధంగా చేయాలనే దానిపై డాక్టర్ కృష్ణ చైతన్య పోలీసులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి సీఐ షేక్ ఖాజావలి, ఎస్సై శ్రీరామ్, హనుమంతుని పాడు ఎస్సై కె.మాధవరావు, పి సి పల్లి ఎస్సై జి.కోటయ్య,కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఎస్.కె నాయబ్ రసూల్, ప్రధాన కార్యదర్శి ఈర్ల విజయరామరాజు, కోశాధికారి పట్నం నర్సింహులు, ప్రధానోపాధ్యాయులు బొప్పరాజు సుబ్బారావు, బీసీ నాయకులు బారా ఇమామ్, చింతలపూడి వాసు, కొబ్బరి బొండాల సుబ్బారావు, చింతలపూడి సాగర్, ప్రసాద్, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ద్రోణాదుల చెంచులు, దోసపాటి నరసయ్య, టిడిపి పట్టణ బీసీ అధ్యక్షులు చింతలపూడి తిరుపాలు, కనిగిరి డివిజన్ పరిధిలోని పోలీస్ సిబ్బంది మొదలగువారు పాల్గొన్నారు.

మహిళల సహాయంతో వ్యవసాయం

విశాలాంధ్ర - తాళ్లూరు: వ్యవసాయ, వ్యవసాయేత రంగాలలో మహిళల కృషి వలన వ్యవసాయ ఫలం దక్కుతుందని వ్యవసాయాధికారి ప్రసాదరావు అన్నారు. నాగంబొట్లపాలెం, తూర్పుగంగవరంలలో బుధవారం అంతర్జాతీయ మహిళా వారోత్సవాల సందర్భంగా మహిళలతో సమావేశం నిర్వహించారు. మహిళలు, మహిళా సంఘాల ద్వారా పెరటి తోటల పెంపకంతో పాటు వ్యవసాయంలో విత్తు నుండి విక్రయం వరకు ప్రతి పనిలో మహిళల పాత్రపై చర్చించారు. ప్రకృతి సాగులో సైతం ఏటీఎం మోడల్స్ లలో 365 రోజులు భూమిని పచ్చదనంతో కప్పిపుచ్చటం కాషాయం, అస్త్రాలు, పోషకాల తయారీ, గడ్డి పెంపకంలలో మహిళల పాత్ర వెలకట్టలేని దని అన్నారు. విఏఏ దయా సాగర్, వెంకట సుమ, విజయ లక్ష్మి పాల్గొన్నారు.

స్టాలిన్ స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను నిర్మిద్దాం

విశాలాంధ్ర-ఒంగోలు: వినీలాకాశంలో అరుణతార, ఫాసిజాన్ని మట్టి కరిపించిన ఉక్కుమనిషి కామ్రేడ్ స్టాలిన్ వర్ధంతి కార్యక్రమం బుధవారం ఒంగోలులోని మంచి పుస్తకం షాపు దగ్గర ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ముందుగా స్టాలిన్ చిత్రపటానికి ప్రజాసంఘాల నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఓ పి డి ఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్ సుధాకర్‌రావు మాట్లాడుతూ కామ్రేడ్ స్టాలిన్ ప్రపంచవ్యాప్తంగా పీడిత ప్రజా ఉద్యమాలు నిర్మించడానికి కృషి చేశాడని అన్నారు. రెండవ ప్రపంచ యుద్ధంలో హిట్లర్ ఫాసిజాన్ని మట్టి కరిపించిన ఉక్కు మనిషి స్టాలిన్ అన్నారు. ఫాసిజం నుండి ప్రపంచాన్ని కాపాడి ప్రపంచ పీడిత ప్రజా ఉద్యమాలకు అండగా నిలబడిన ధీరోదాత్తుడు, అక్టోబర్ విప్లవాన్ని ముందుకు తీసుకెళ్లిన మార్క్సిస్టు మహోపాధ్యాయుడు స్టాలిన్ అని అన్నారు ఆయన స్ఫూర్తితో బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మించాలని అదే ఆయనకు ఘనమైన నివాళి అని అన్నారు. సీనియర్ విప్లవ కమ్యూనిస్టు నాయకుడు కొంగ నరసింహ గారు మాట్లాడుతూ రెండవ ప్రపంచ యుద్ధంలో హిట్లర్ ఫాసిజాన్ని మట్టి కరిపించిన వినిలాకాశంలో అరుణతార కామ్రేడ్ స్టాలిన్ అని అన్నారు. తన రక్తసంబంధితులను హిట్లర్ సైన్యం హతమార్చినప్పటికీ పీడిత ప్రజలను ఫాసిజంనుంచి కాపాడటమే బలమైన పీడిత తాడిత ప్రజా ఉద్యమాలను నిర్మించడమే స్టాలిన్కు ఘనమైన నివాళులు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి భీమవరపు సుబ్బారావు, కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా కార్యదర్శి ఎం జార్జి, డిహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కారువది సుబ్బారావు, సంయుక్త కిసాన్ మోర్చ జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు, ఐ ఎల్ పి రాష్ట్ర అధ్యక్షులు దాసరి సుందరం, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పేరయ్య, సీనియర్ కమ్యూనిస్టు లింగా వెంకటేశ్వర్లు, బీసీ సంఘాల సమన్వయ సమితి జిల్లా కన్వీనర్ గుంటూరు మస్తాన్రావు, ప్రజా రచయిత పిన్నికి శ్రీనివాస్, ప్రజాస్వామిక వాదులు ఆవుల సుబ్రమణ్యం, కార్మిక నాయకులు వి శివరావు, హేతువాద సంఘం నాయకులు రంగారెడ్డి, యాదవ సంఘం నాయకులు డి అప్పారావు, కుల నిర్మూల పోరాట సమితి జిల్లా నాయకులు నరసింహారావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

విలువలు, వ్యక్తిత్వం లేని వ్యక్తి జగన్

- ☞ వైసీపీని 11 సీట్లకు పరిమితం చేసిన ప్రజలు
- ☞ తెలంగాణ వ్యక్తికి పార్టీలోకి లాక్కున్న జగన్
- ☞ 12 సంవత్సరాలు కృషితో డిప్యూటీ సీఎం స్థాయికి ఎదిగిన వ్యక్తి పవన్ కళ్యాణ్
- ☞ జనసేన పార్టీ నేతలు షేక్ రియాజ్, కంది రవిశంకర్

విశాలాంధ్ర-ఒంగోలు: జగన్ నీ బతుకు కోడి కత్తికి ఎక్కువ, బాబాయ్ గొడ్డలికి తక్కువ అని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, జిల్లా నాయకులు, రవి శంకర్ గ్రూప్స్ అధినేత కంది రవిశంకర్ ధ్వజమెత్తారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తూ ఒంగోలులోని రవి ప్రియ మాల్ ఆవంణంలో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్ మీడియా సమావేశంలో పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడుతూ కార్పొరేటర్ కి ఎక్కువ ఎమ్మెల్యేకి తక్కువ అని వ్యాఖ్యానించటం హాస్యాస్పదంగా ఉందన్నారు. 2024 ఎన్నికలకు ముందు వై నాట్ 175 అనే నినాదంతో ఎన్నికల బరిలోకి దిగిన జగన్ కు రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెప్పి 11 సీట్లకే పరిమితం చేశారన్నారు. 10శాతం సీట్లు కూడా రాని వైసీపీకి ప్రతిపక్ష హెూ దా కావాలని జగన్ అడుక్కోవడం విడ్డూరంగా ఉందన్నారు. 2019 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ 23 సీట్లు గెలిచి ప్రతిపక్ష హెూదా సాధించిందన్నారు. తెలంగాణలోని శివకుమార్ నుండి పార్టీని మోసగించి లాక్కొని పార్టీ పెట్టిన వ్యక్తి నీవు అని విమర్శించారు. గత 12 సంవత్సరాలుగా నిర్విరామ కృషితో డిప్యూటీ సీఎం స్థాయికి ఎదిగిన వ్యక్తి పవన్ కళ్యాణ్ అన్నారు. 2024 ఎన్నికలలో పోటీ చేసిన అన్ని నియోజకవర్గాలలో గెలిచి తన సత్తాచాటిన వ్యక్తి అన్నారు. అటువంటి వ్యక్తిని గురించి మాట్లాడే అర్హత జగన్ లేదన్నారు. జగన్ బుద్ధి మారకుంటే రానున్న ఎన్నికలలో సింగిల్ డిజిట్ కే పరిమితం కావలసి ఉంటుందన్నారు. రవి ప్రియ మాల్ అధినేత, జనసేన పార్టీ జిల్లా నాయకులు కంది రవిశంకర్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఒక శక్తి అని, అతని గురించి విమర్శించేటప్పుడు ఒక సారి ఆలోచించుకోవాలని హితవు పలికారు. రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం పార్టీని స్థాపించి 12 సంవత్సరాలుగా నిర్విరామంగా కృషి చేస్తున్న వ్యక్తి పవన్ కళ్యాణ్ అన్నారు. నేడు రాష్ట్రం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. కేంద్రం నుండి నిధులు రాబట్టటంలో పవన్ కళ్యాణ్ కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. ఈనెల 14న పిఠాపురంలో నిర్వహించే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో జిల్లా ప్రజలు విలువగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల కళ్యాణ్, కార్యదర్శి రాంబాబు, ఒంగోలు పట్టణ ఉపాధ్యక్షులు పిల్లి రాజేష్, 38వ డివిజన్ అధ్యక్షులు ఆలా నారాయణ, నాయకులు యానిస్ పాల్గొన్నారు.

గంజాయి పట్టివేత

విశాలాంధ్ర - చీరాల : గంజాయి అమ్మకాలు జరిపితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని చీరాల డిఎస్పీ మొహమ్మద్ మోయిన్ అన్నారు. బుధవారం చీరాల రెండవ పట్టణ పోలీసు స్టేషన్లో రెండవ పట్టణ పరిధిలో పట్టుకున్న గంజాయిపై విలేకర్ల సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ నిరంతరం గంజాయి రవాణాపై నిఘు ఉంచామన్నారు. సమాచారం మేరకు బుర్లవారిపాలెం తోటవారి గ్రామ పంచాయతీ బండారు నాగేశ్వరరావు కాలనీ బ్రిడ్జి వద్ద ముగ్గురు యువకుల దగ్గర నాలుగు కేజీల గంజాయి పట్టుకున్నామన్నారు. ముగ్గురు యువకులుపట్టణానికి చెందిన వారిగా గుర్తించామని వారినుంచి మూడు సెల్ ఫోన్లు,యాక్టివా స్కూటీ నంబర్ ఏపీ 07 సిడీ 9768, రూ.2000 స్వాధీనం చేసుకున్నామన్నారు.నేరస్తులను పట్టుకొనడంలో విశేష ప్రతిభ కనబరిచిన రెండవ పట్టణ సీఐ నాగ భూషణం, ఎస్ ఐ నాగ శ్రీను,సిబ్బందిని జిల్లా ఎస్పీ తుషార్ డూడి అభినందించారన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎమ్మెల్యే కొండయ్య చోరవతో నిధులు మంజూరు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : శాసనసభ సమావేశాలు జరుగుతున్న ప్రస్తుత తరుణంలో చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య శూన్య గంటలో నియోజకవర్గంలోని తాగు నీరు, ఎత్తిపోతల పథకాల సమస్యలను వివరించి వాటిని పరిష్కరించాలని కోరారు. ఇందుకు స్పందించిన ప్రభుత్వం చీరాల నియోజకవర్గంలో తాగునీటి అవసరాలకు జల జీవన్ మిషన్ ద్వారా రూ.10.72 కోట్లు మంజూరు చేసింది. చీరాల మండలం లో 18 పనులకు రూ.6.10 కోట్లు, వేటపాలెం మండలం 16 పనులకు రూ.4.62 కోట్లు మంజూరు అయినట్లు ఎం ఎల్ ఏ కొండయ్య తెలిపారు. నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు తెలిపారు.

పి4 పై శిక్షణ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : పి 4 (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్టనర్ షిప్) సర్వేకి సంబంధించి చీరాల మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిధిలోని 22 గ్రామ సచివాలయాల పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమం లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శివ సుబ్రమణ్యం మాట్లాడుతూ సర్వేను కచ్చితత్వంతో ఎటువంటి లోపాలు లేకుండా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పీ ఆర్ అండ్ ఆర్ డీ విస్తరణాధికారి రామకృష్ణ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీవో గ్లోరియాకు కలెక్టర్ అభినందన

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల ఆర్డీవో గ్లోరియా రెడ్‌క్రాస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో 24 మంది ప్యాట్రన్ సభ్యులను చేర్పించి జిల్లా స్థాయి ప్రధమ స్థానంలో నిలిచారు. జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి ఆర్డీవో గ్లోరియాను బుధవారం కలెక్టర్ చాంబర్‌లో అభినందించారు. రూ. 6,02,400 కలెక్టర్ చేతుల మీదగా రెడ్ క్రాస్ చైర్మన్ నారాయణ భట్టుకు అందించారు. జిల్లా కోశాధికారి టి.ప్రసాద రెడ్డి తదితరులున్నారు.

అంబేద్కర్ ఆడిటోరియం, స్టడీ సర్కిల్‌ను నిర్మించాలి

విశాలాంధ్ర-ఒంగోలు: ఒంగోలు నగరంలోని నెల్లూరు బస్టాండ్ వద్ద అంబేద్కర్ ఆడిటోరియం, స్టడీ సర్కిల్ నిర్మాణానికి చర్యలు తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని ఏపి గిరిజన, సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ మల్లికార్జున్ నాయక్‌కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు బిళ్ళ చెన్నయ్య విజ్ఞప్తి చేశారు. అమరావతిలో ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి ద్వారా విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీస్ రిలీఫ్ ఫండ్ గురించి జిల్లాకు పేరుకుపోయిన పాత బకాయిలన్నీ త్వరగా విడుదల చేయాలని కోరారు. రిలీఫ్ ఫండ్ బకాయిలను పాత పద్ధతిలో మండల రెవెన్యూ అధికారులు వారిచే ట్రెజరర్ ద్వారా ఇచ్చే విధంగా ఏర్పాటు చేయాలని సెక్రటరీకి విన్నవించారు. లేవనెత్తిన సమస్యలపై పిసి సానుకూలంగా స్పందించారు.

అంగన్‌వాడీలో ఆటపాటలతో విద్య

విశాలాంధ్ర-పామూరు : అంగనవాడీలో ఆట పాటల ద్వారా విద్యను ఏర్పడం జరుగుతుంది అని వగ్గంపల్లి సెక్టార్ సూపర్‌వైజర్ ఎం వి ఎస్ పార్వతి అన్నారు.. బుధవారం అంగన్‌వాడీ కేంద్రం నందు జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా ఈసీసీ ఈ డే నిర్వహించారు. పిల్లల బరువులను, ఎత్తులను కొలిచి, తక్కువ బరువు, ఎత్తు ఉన్న వారిని గుర్తించి, వారు ఎటువంటి ఆహారము, జాగ్రత్తలు తీసుకోవాలో తల్లిదండ్రులకు తెలియజేశారు. రామాంజమ్మ, దేవి శ్రీ, సువార్తమ్మ సెక్టార్ లోని అంగన్‌వాడీ కార్యకర్తలు, కిషోర్ బాలికలు, తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.

పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయండి

ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్లలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలనిబాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రస్తావించారు. జీరో సెషన్‌లో వేగేశన మాట్లాడుతూ క్లీన్ అండ్ శాండీ బీచ్ బాపట్ల సూర్యలంక బీచ్‌గా పేరుందని అభివృద్ధి చేస్తే ఆదాయం పెరుగుతుందన్నారు. బాపట్ల నుంచి బ్యాక్ వాటర్ రివర్ మ్యాన్ గ్రూ ట్రీ ద్వారా నిజాంపట్నం వరకు 18 కిలోమీటర్లు 8 నుంచి 10 వేల అడుగులు లోతున్న కాలువలు ఉన్నాయని 100 మీటర్స్ వెడల్పుతో అదే సీమౌత్తులో కలిసే చోటైతే 200 మీటర్లు వెడల్పుతో సరదాగా సి-ప్లెయిన్ కూడా ఆ హ్లాదకరంగా ఉంటుందన్నారు. చీరాల బాపట్ల మధ్య రాజదండు రోడ్డు అని బ్రిటిష్ కాలం నుండి 80 అడుగుల రోడ్డు ఉందని సూర్యలంక ఎయిర్ ఫోర్స్ రోడ్డు చీరాల ఓడరేవు వరకు కలిపితే 12 కిలోమీటర్స్ స్ట్రెచ్ లో సుమారుగా ఒక 10 నుంచి 123 స్టార్ , 4 స్టార్, 5 స్టార్ హోటల్స్ వచ్చే అవకాశం ఉందన్నారు.

ఒక్క హోటల్ మీద సంవత్సరానికి 18 శాతం జీఎస్టీ రూపంలో సుమారుగా రూ.3 కోట్లు వచ్చే అవకాశం ఉందన్నారు. సంవత్సరానికి ప్రభుత్వానికి 100 కోట్లు వచ్చే అవకాశం ఉందన్నారు. సూర్యలంక బీచ్ రూ.90 కోట్లు నిధులు కేటాయించబోతున్నారని తెలిసిందన్నారు. సూర్యలంక బీచ్ ఎదురుగా సుమారుగా 26 ఎకరాల పంచాయతీరాజ్ భూమి ఉందని టూరిజం కింద మార్చమని అడిగామన్నారు.

పృథ్వి నారాయణ లోటు భర్తీ చేయలేం

విశాలాంధ్ర - చీరాల : అతి సామాన్య కుటుంబంలో పుట్టి కష్టపడి ఉద్యోగం సాధించి మహా నేతల వరకు రక్షణ బాధ్యతలు చేపట్టిన రిటైర్డు అడిషనల్ ఎస్పీ బొగిరెడ్డి పృథ్వి నారాయణ మనమధ్య లేకపోవడం భాదకరమని కాపు సంఘ నాయకులు అన్నారు. బుధవారం చీరాల గడియార స్తంభం సెంటర్లో రిటైర్డు అడిషనల్ ఎస్పీ బొగిరెడ్డి పృథ్వి నారాయణ మరణాననికి సంతా పం ప్రకటిస్తూ కాపు సంఘ నేతలు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాపులలో పుట్టిన అణిముత్యం పృథ్వి నారాయణ అని కాపు కులస్థులకు ఆయన జీవితం ఆదర్శమన్నారు.

చీరాల కాపు అసెంబ్లీ నియోజకవర్గ సేవా సంఘం అధ్యక్షులు గుంటా ముక్కల నాగేశ్వరరావు,రాధ రంగ మిత్ర మండలి బాపట్ల జిల్లా అధ్యక్షులు గోకుల్ కిరణ్ బాబు, జనసేన ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి గూడూరు శివరామ ప్రసాద్, చుండూరు రామ కృష్ణ,పోలకం శేఖర్,పుల్లయ్య నాయుడు, రామకృష్ణ, కంకట బ్రహ్మం,రమేష్, నాగరాజు, వంశీ,పవన్, వీర మహిళలు తోట కోటేశ్వరి, వీరమ్మ,జ్యోతి పాల్గొన్నారు.